




మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

మంగళవారం 08 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2





# పోస్ట్‌కార్డు ఉద్యమానికి అపార పౌర స్పందన









-తొలి కార్డుపై సూర్యాపేట ప్రథమ పౌరురాలు మొరిశెట్టి నివేదిత సంతకం

-90 ఏళ్ల రంగయ్య చేతుల మీదుగా శిబిరానికి శ్రీకారం


-తొలిరోజే ప్రధానికి 2 వేల పోస్ట్‌కార్డులు

-సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ జిల్లా కమిటీ


-సూర్యాపేటకు రైలు వచ్చే వరకు పోరాటం ఆగదన్న రైల్వే సాధన సమితి

భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు సాధారణ రైలు మార్గం సాధించాలన్న ప్రజల చిరకాల ఆకాంక్ష మరోసారి బలంగా వ్యక్తమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లక్ష పోస్ట్‌కార్డులు పంపాలన్న లక్ష్యంతో రైల్వే సాధన సమితి చేపట్టిన 'పోస్ట్‌కార్డు ఉద్యమం' తొలి రోజే విశేష ప్రజాస్పందన పొందింది. వాణిజ్య భవన్ వద్ద ఉదయం ప్రారంభమైన కార్యక్రమం సాయంత్రం 6 గంటల వరకు కొనసాగగా, వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి కార్డులపై సంతకాలు చేశారు. తొలి రోజే సుమారు 2 వేల పోస్ట్‌కార్డులను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపించారు. సూర్యాపేట రైల్వే ఉద్యమానికి సుదీర్ఘకాలంగా గొంతుకగా నిలిచిన 90 ఏళ్ల మంచాల రంగయ్య చేతుల మీదుగా ఉదయం 8 గంటలకు శిబిరానికి శ్రీకారం చుట్టారు. సూర్యాపేటకు రైలు కావాలని 13 ఏళ్ల క్రితమే అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు లేఖ అందజేసిన రంగయ్యను నిర్వాహకులు 'రైల్వే ఉద్యమ భీష్మాచార్యుడు'గా అభివర్ణించారు. అనంతరం సూర్యాపేట ప్రథమ పౌరురాలు, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత తొలి పోస్ట్‌కార్డుపై సంతకం చేసి ఉద్యమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సూర్యాపేటకు రైల్వే మార్గం సాధించేందుకు జరుగుతున్న ప్రజా ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా మంచాల రంగయ్య మాట్లాడుతూ, "నాకు ఇప్పుడు 90 ఏళ్లు సమీపిస్తు న్నాయి. సూర్యాపేటకు రైలు రావాలన్నది నా చిరకాల కోరిక. ఆ రైలు వచ్చిన రోజు తొలి టికెట్ నేనే కొనాలన్నది నా ఆశ. నా జీవితకాలంలో ఆ కల నెరవేరాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. సూర్యాపేట రైల్వే కోసం రైల్వే సాధన సమితి చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందిస్తూ, లక్ష్యం సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. వాణిజ్య భవన్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. రైల్వే సాధన సమితి ప్రతినిధులు "సూర్యాపేట రైలు కోసం సంతకం చేయండి... ప్రధానమంత్రికి పోస్ట్‌కార్డు పంపుదాం" అంటూ ప్రజలకు విజ్ఞప్తి చేయగా, రోడ్డుపై వెళ్తున్న వారు సైతం ఆగి ఆసక్తిగా శిబిరం వద్దకు వచ్చి కార్డులపై సంతకాలు చేశారు. పోస్ట్‌కార్డులపై తమ పేర్లు, చిరునామాలు నమోదు చేసి సూర్యాపేటకు రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధాన మంత్రిని కోరారు. హైదరాబాద్ నుంచి సూర్యాపేట మీదుగా జాతీయ రహదారి కారిడార్ వెంట రైల్వే మార్గాన్ని విజయ వాడ వైపు అనుసంధానించాలని పలువురు తమ అభిప్రా యాలను కార్డులపై రాశారు. దశాబ్దాలుగా సూర్యాపేటకు రైల్వే సౌకర్యం లేకపోవడం అన్యాయమంటూ పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఒకవైపు పోస్ట్‌కార్డులపై సంతకాల సేకరణ కొనసాగుతుండగానే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ నేతృత్వంలో దాదాపు వంద మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు శిబిరానికి తరలివచ్చి రైల్వే ఉద్యమానికి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. సూర్యాపేటకు రైల్వే మార్గం సాధించేందుకు రైల్వే సాధన సమితి చేపడుతున్న కార్యక్రమాలను బడుగుల లింగయ్య యాదవ్ అభినం దించారు. ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన రైల్వే సాధనకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, విద్యావేత్త, కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, కౌన్సిలర్ తాహిర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, కార్యదర్శి బూర బాలసైదులు, తూడి నరసింహారావుతో పాటు పలువురు నాయకులు పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోస్ట్‌కార్డు ఉద్యమం సాయంత్రం 6 గంటల వరకు ఉత్సాహంగా కొనసాగింది. తొలి రోజే దాదాపు 2 వేల పోస్ట్‌కార్డులను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపించడం ఉద్యమానికి లభిస్తున్న ప్రజాస్పందనకు నిదర్శనంగా నిలిచింది. లక్ష పోస్ట్‌కార్డుల లక్ష్యాన్ని చేరుకునే వరకు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగించాలని రైల్వే సాధన సమితి నిర్ణయించింది. కార్యక్రమంలో రైల్వే సాధన సమితి కన్వీనర్ డేగల జనార్ధన్, జేఏసీ చైర్మన్ చింతలపాటి చిన్న శ్రీరాములు, కో-కన్వీనర్ రాచూరి ప్రతాప్, నల్లపాటి అప్పారావు, లింగంపల్లి భద్రయ్య, కార్యక్రమ వ్యాఖ్యాత బిక్కుమల్ల ఉపేందర్, మామిడి అంజయ్య, కె. మంజుల, సముద్రాల రాంబాబు, పోతరాజు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయానికి లక్ష్మీ గణపతి హోమం



భానుపురి /సూర్యాపేట కల్చరల్

గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్విఘ్నంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ భానుపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం గణపతి హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షులు కారింగుల ఉపేందర్, ఆయన సతీమణి, భారతీయ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కారింగుల దీప దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. విఘ్నేశ్వరుని అనుగ్రహంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరగాలని వారు ప్రార్థించారు. ఈ సందర్భంగా భానుపురి గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పట్టణ ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని, భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అయ్యప్పస్వామి ఆలయ చైర్మన్ బెలిదే శ్రీనివాస్ భానుపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు అనంతుల కృపాకర్, జనరల్ సెక్రటరీ రంగరాజు రుక్మారావ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లమల్ల నరసింహ, పోలగాని ధనుంజయ్ గౌడ్, సలిగంటి వీరేంద్ర, బైరు విజయకృష్ణ, పున్నం సందీప్, కోడి లింగయ్య, ఫణి నాయుడు, పాండురంగ చారి, తదితరులు పాల్గొన్నారు.

## తారా డిగ్రీ కళాశాల విద్యార్థినిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి




భానుపురి /సూర్యాపేట టౌన్

సంగారెడ్డి ప్రభుత్వ తార డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై కొందరు దుండగులు మాస్కులు ధరించి వచ్చి, ఆమెపై దాడి చేసి, కట్టివేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మహిళలపై హత్యలు అత్యాచారాలకు నిరసనగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద పిఓడబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ నిన్న సంగారెడ్డి లో తార డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ని మాస్కులు ధరించి వచ్చిన కొంతమంది దుండగులు ఆమెను కట్టివేసి ఆమెపై దాడి చేశారని, అంతేకాకుండా ఆమె నోట్లో గుడ్డలు కుక్కి వీడియోలు తీసి తన ఫోన్ ద్వారానే తన తండ్రికి వాట్సఅప్ మెసేజ్ చేయడం దుర్మార్గ చర్యగా ఆమె అభివర్ణి ంచారు. కళాశాల రెండవ అంతస్తు నుండి మూడవ అంతస్తు వరకు ఆమెను వెంబడించి వేధించడం నీచ సంస్కృతికి నిదర్శనమని ఆమె అన్నారు. కళాశాలలో మహిళలకు రక్షణ యంత్ర ాంగం లేకపోవడంతోనే ఇలాంటి దాడులు జరుగుతు న్నాయని, అమ్మాయిలకు రక్షణ కల్పించాల్సిన కళాశాలలు, ప్రభుత్వాలు రక్షణ పట్ల నిర్లక్ష్య వైఖరి ఆలోచించడం మూలాన ఇలాంటి ఘోరాలు చూడవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆమె అన్నారు. పని ప్రదేశంలో, కళాశాలలో పాఠశాలల్లో, ఏ ఒక్క చోటు కూడా మహిళలకు రక్షణ కరువైన ప్రాంతాలే అని అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించక పోవడం మూలాన, అందుకు తగిన యంత్రాంగం రక్షణ చట్టాలు లేకపోవడంతోనే ఈ ఘోరాలు జరుగుతు న్నాయని ఆమె ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి కళాశాలలో, పాఠశాలల్లో పని ప్రదేశాలలో మహిళలపై జరుగు తున్న హత్య లను, అత్యాచారాలను నిరోధించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె నొక్కి చెప్పారు. కళాశాల విద్యార్థిని పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. దుండగులను శిక్షించేంత వరకు మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహి ళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, జిల్లా సహాయ కార్యదర్శి ఒంటికొమ్ము సంతోషిమాత, జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, కట్టా కల్పన, భీమనపల్లి పద్మ, గౌరమ్మ, పద్మ, శ్వేత,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వనపర్తి గోల్డ్ మాజీ అధ్యక్షులకు సన్మానం



భానుపురి /వనపర్తి

వాసవి క్లబ్ వారోత్సవాలు సందర్భంగా వాసవి క్లబ్ వనపర్తి గోల్డ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లెవెల్ లోనే 600 సభ్యత్వాలు ఇచ్చినటువంటి ఘనత ఐకాన్ లో అవార్డు తీసుకున్నటువంటి వాసవి క్లబ్ వనపర్తి గోల్డ్ అధ్యక్షు డు కో ట్ర రామకృష్ణ అధ్యక్షురాలు నరహరి లావణ్యను ప్రత్యేకంగా అభినం దించారు. అలాగే వచ్చే నూతన అధ్యక్షులకు ,అందరం మాజీ అధ్యక్షులు కలిసి సహకరించవలసిందిగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ పూరి సురేష్ శెట్టి ,దేవరాజు నాగ బండి వెంకటరమణ ,గంధం రాజు దర్శి ప్రవీణ్ కళ్యాణ్ ,కోట్ర రామకృష్ణ నరహరి లావణ్య ,మారం గోవిందు గుప్తా, కటకం స్వప్న సంతోష్ ,ఎన్నం కవిత దోమ శివకుమార్ ,సంధ్య రవికుమార్ప్రణీత కొండూరు నవీన్ కొండూరు దివ్య చిగు లపల్లి శ్రీనివాసులు సువర్ణ,ఆకుతోట రాఘవేందర్ కొంపల రజిత తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా కొలువుదీరిన కనకదుర్గ

భానుపురి /సూర్యాపేట కల్చరల్





సూర్యాపేట పట్టణ పరిధిలోని శాంతినగర్లో శ్రీ దుర్గా మల్లేశ్వర దేవాలయం లో కనకదుర్గ, మైసమ్మ, పరమశివుడు విగ్రహాల ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. శ్రీ లక్ష్మీనరసింహ ట్రస్ట్ అధ్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఉప్పల గురునాథం అధ్యక్షతన చివరి రోజు ముగింపు రోజు ఉత్సవాలలో భాగంగా హోమములు, పూర్ణాహుతి, మంత్రస్థాపన, తధియారాధన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడవరోజు ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ పి అలేఖ్య మంజుల ముఖ్యఅతిథిగా హాజరై ఏర్పాట్లపై ఆలయ కమిటీని అభినందించారు. సూర్యాపేటలో ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపొందించడంలో హైందవ పాత్ర ప్రధానమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా ఈగ దయాకర్ గుప్తా, పెద్దిరెడ్డి గణేష్, తోట శ్యాం ప్రసాద్, బెలి దే శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు గజ్జల రవీందర్, తల్లాడ వెంకటేశ్వర్లు, గుండా రమేష్, మంచాల అంబరీష, రంగయ్య, నూనె యుగంధర్, కర్నాటి మధు, వీర్లపాటి వెంకటేశ్వర్లు ఏర్పాట్లు పర్యవేక్షించగా, వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాలకు హాజరై కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని తరించారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ నరసింహ

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన అర్జీల తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

## ప్రమోషన్‌తో బాధ్యత మరింత పెరుగుతుంది

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



జిల్లా ఆర్మడ్ రిజర్వ్ నందు అర్ఎస్ఐ లుగా విధులు నిర్వర్తిస్తున్న టి. రాజశేఖర్, కె. అశోక్ లు రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఉద్యోగోన్నతి పొందినారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన అధికారులు ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ప్రమోషన్ పొందిన ఇరువురిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి స్టార్స్ ధరింపజేసి ప్రమోషన్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రమోషన్‌తో హోదా పెరగడంతో పాటు బాధ్యత కూడా మరింత పెరుగుతుందని, పోలీస్ శాఖకు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.. రాజశేఖర్,. అశోక్‌లు జిల్లాలో ఆర్ఎస్ఐలుగా విలువైన సేవలు అందించారని, వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి





భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మాష్ కేఫ్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఫ్ నిర్వాహకులు 5వ వార్డ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్దెబోయిన తిరుమలేశ్, తనయుడు సాయిరాంలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, మెరుగైన సేవలు అందించి వారి విశ్వాసాన్ని, మన్నన లను పొందాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పోటీ వాతావరణంలో నాణ్యత, పరిశుభ్రత, మంచి రుచితో పాటు వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించడం ద్వారా స్మాష్ కేఫ్ మంచి ఆదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, అంజద్ ఆలి, మద్దెబోయిన శ్రీనివాస్ యాదవ్, తన్నీరు వెంకన్న,పఠాన్ నబీ ఖాన్,నల్లబోతు నాగరాజు ,శ్రీనాథ్, ఐత గాని మేఘన, శ్రీనాథ్, వంశీ, లోకేష్, భోజేష్, విక్రమ్, రాకేష్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వచ్చేవరకు పోరాడుతాం

-ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా ర్యాలీ, దీక్ష

భానుపురి /సూర్యాపేట టౌన్



ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లే వరకు ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాడుతామని ఆ సంఘం అధ్యక్షులు రాందేని అదినారాయణ అన్నారు.బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో సోమవారం 25వ రోజు కూర్చున్నారు. ఈ సందర్భంగా మానస నగర్ నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు డిమార్ట్ రాఘవ ప్లాజా నల్లాల భావి ఈద్గా రోడ్డు మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బుల్లెట్ ట్రైన్ ఉద్యమం కు25 సంపూర్ణ మద్దతు ఇస్తున్నామనివారన్నారు. 25 రోజు దీక్షలో కూర్చున్న ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు రాందేని ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గుగులోతు సోమ్లా నాయక్, ఉపాధ్యక్షులు దేశోజు యాదగిరి, కోశాధికారి ఎస్, కె సలీం, కార్యదర్శి కడారి వెంకన్న, సహాయ కార్యదర్శి దీకొండ మల్లయ్య, ఎస్ కె, జానీ, చిలుకూరి శివాజీ, పామిశెట్టి బాలశౌరి, ఎస్ కె పెద్ద మస్తాన్, పందిరిపల్లి శ్రీనివాసరావు, కుంచారపు నాగిరెడ్డి, గంపల బాలయ్య, బి,సంపత్ కుమార్, బంధనాదం, రాజు, పరుచూరి చక్రవర్తి, టీవీఎస్ రమేష్, సతీష్, గుడిపూడి నాగరాజు, లక్ష్మణ్, చంద్రారెడ్డి, ఖాదర్, షేక్ ఖాజా మియా, దీక్షలు కూర్చున్నారు.

-బుల్లెట్ ట్రైన్ దీక్షకు పలువురీ సంఘీభావం..

బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో 25వ రోజు ఆటోనగర్ మెకానిక్ ల దీక్ష కు మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, బుల్లెట్ ట్రైన్ సాధన కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి, రామనాచారి దేవుడి కుమార్, బూర వెంకటేశ్వర్లు, పేర్ల నాగయ్య, వెలుగు వనిత, నేరెళ్ల మధు, సట్టు నాగయ్య తదితరులు ఉన్నారు.

## రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో లక్ష పోస్ట్ కార్డుల కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు లక్ష పోస్ట్ కార్డుల కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ లతోపాటు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లు పాల్గొని పోస్ట్ కార్డులను రాసి సూర్యాపేటకు రైల్వే సాధనకై తమ మద్దతును ప్రకటించారు.

## చిత్తడి నేలల సంరక్షణ నోటిఫికేషన్ పై సమీక్ష

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్



జిల్లా చిత్తడి నేలల కమిటీ అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అద్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ప్రతి చిత్తడి నేల యొక్క క్షేత్రస్థాయి పరిశీలన (గ్రౌండ్ ట్రూతింగ్) మరియు సరిహద్దుల నిర్ధారణను పూర్తి చేయాలని సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి చిత్తడి నేలల నోటిఫికేషన్ ప్రక్రియను క్రమబద్ధీక రించడానికి మరియు వేగవంతం చేయడానికి, జిల్లా కలెక్టర్‌ను చైర్‌పర్సన్‌గా, డిఎఫ్ఓను సభ్య కార్యదర్శిగా మరియు సంబంధిత శాఖల అధికారులను సభ్య లుగా నియమించి, జిల్లా చిత్తడి నేలల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందని పిసిసిఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) తెలియజేశారు. శాటిలైట్ చిత్రాల నుండి పొందిన చిత్తడి నేలల సరిహద్దుల క్షేత్రస్థాయి ధృవీకరణ మరియు నిర్ధారణ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి మరియు వేగవంతం చేయడానికి, సంక్షిప్త పత్రం తయారీకి మరియు నోటిఫికేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనల సమర్పణకు జిల్లా స్థాయి చిత్తడి నేలల కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిదంగా జిల్లా కలక్టర్ కమిటీ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 302 చిత్తడి నేల యొక్క క్షేత్రస్థాయి పరిశీలన (గ్రౌండ్ ట్రూతింగ్) సరిహద్దుల నిర్ధారణను సంబధిత శాఖల సమన్వయంతో పూర్తి చేయాలని కమిటీ అధికారు లను ఆదేశించడం జరిగింది. ఈ చిత్తడి నేలలు ఎలాంటి ఆక్రమణలకు గురికా కుండా చూడాలని, పులిచింతల రిజర్వాయర్ మరియు మూసి ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ల చిత్తడి నేలలను కూడా నోటిఫై చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించడం జరిగింది.ఈ సమావేశం లో కమిటీ సభ్యులు అడిషనల్ కలెక్టర్ బి హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా అటవీ అధికారి దామోదర్ రెడ్డి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, ఆర్ డి ఓ లు వేణుమాధవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, జిల్లా ఇరిగేషన్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బి ఆర్ ఎస్ వి నాయకులు





భానుపురి /సూర్యాపేట టౌన్

నల్ల టీ-షర్టులతో అసెంబ్లీకి వెళ్తున్న బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం పట్ల బి ఆర్ ఎస్ వి నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ తల్లి చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి నాయకులు బంటు సందీప్ మాట్లాడుతూ. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యా లను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు నల్ల టీ-షర్టులతో అసెంబ్లీకి వెళ్తున్న బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. పజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిం చేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులు, సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి లిగూంటకండ్ల జగదీష్ రెడ్డిలిని అడ్డుకొని నెట్టివేయడం, ఎమ్మెల్యేలను అడ్డుకో వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపే హక్కు కూడా ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు లేకుండా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతోందని ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు,యువత ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తుంటే అడ్డుకోవడం సరికాదన్నారు. “ప్రజల గొంతుకగా నిలిచే ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నాలను సహించేది లేదు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేం దుకు బి ఆర్ ఎస్ వి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుంది” అని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో చామకూరి మహేందర్, ఎలగబోయిన వంశీ, కేశగాని సతీష్, వర్రే నవీన్, ఖమ్మంపాటి ఉదయ్, పోలేబోయిన నరసింహా, కోడి రవి, పడ్డిదల నవనీత్, మీసాల వెంకట్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.